



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జనవరి 31 2025 | సంపుటి :0 | సంచిక : 110 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## రాష్ట్ర విద్యుత్ సామర్థ్యం పెంపులో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు



హైదరాబాద్: రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ (బిల్డ్ ఆన్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది.

హిమాచల్ సీఎం సుఖ్విందర్‌సింగ్ సఖుతో గురువారం దిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లు ఫిక్స్ అవ్వగానే లోకల్ బాడీ ఎలక్షన్స్: మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు, లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం (జనవరి 30) మంత్రి పొన్నం కరీంనగర్ జిల్లాలో పర్యటించారు.

2లో

# ఫిబ్రవరి 7న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..!





హైదరాబాద్: 2025, ఫిబ్రవరి 7వ తేదీన తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు సమాచారం. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సర్వే ఇప్పటికే పూర్తిగా అధికారులు ఫైనల్ రిపోర్టును రెడీ చేశారు. ఈ తుది నివేదికను 2025, ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించనున్నారు.

కుల గణన సర్వే రిపోర్టుపై మంత్రివర్గ ఉప సంఘం చర్చించి తుది నివేదికను ఆమోదం కోసం కేబినెట్?కు పంపనుంది. 2025, ఫిబ్రవరి 5వ తేదీన కేబినెట్ ప్రత్యేకంగా భేటీ అయ్యి.. కుల గణన సర్వే రిపోర్టుపై చర్చించి ఆమోద ముద్ర వేయనుంది. అనంతరం 2025, ఫిబ్రవరి 7వ తేదీన ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి కుల గణన నివేదికపై సభలో చర్చించి అనంతరం అసెంబ్లీ ఆమోదం తెలపనుంది.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న రాజ్ భవన్?లో జరిగిన ఎట్ హోం కార్యక్రమంలో గవర్నర్?తో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యి.. ప్రత్యేక అసెంబ్లీ సెషన్ నిర్వహణపై ఇప్పటికే చర్చించినట్లు సమాచారం. గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రత్యేక సెషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమైంది. అలాగే.. ఫిబ్రవరి 5న జరగనున్న కేబినెట్ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపైన కేబినెట్ చర్చించనున్నట్లు తెలిసింది. ఈ భేటీలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోద ముద్ర వేసి.. అనంతరం లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## అధిష్ఠానానికి ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా



2లో

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కులగణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు.

## తెలంగాణలో ఇంటర్ హాల్‌టికెట్ల జారీలో ఇబ్బందులు



హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్ హాల్‌టికెట్ల జారీలో ఇబ్బందులు నెలకొన్నాయి. సీజీజీ పోర్టల్‌లో సాంకేతిక సమస్యతో ఈ అంతరాయం ఏర్పడింది. దీంతో హాల్‌టికెట్ లేకున్నా విద్యార్థులను పరీక్షలకు అనుమతించాలని ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లించిన, చెల్లించని వారి జాబితాలు సిద్ధం చేయాలని చెప్పింది. హాల్‌టికెట్ రాని వారి జాబితా సిద్ధం చేయాలని సిబ్బందిని బోర్డు ఆదేశించింది.

## కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడింది

- కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.
- రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు.
- నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.



అర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్దం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు.

2లో

# గోబెల్స్ సిగ్గుపడేలా కాంగ్రెస్ అబద్దాలు

నల్లగొండ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. 2021లోనే మా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారని తెలిపారు.




రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిఅన్నారు.

2లో

## నెల ముందుగానే మండే ఎండలు.. ఫిబ్రవరిలోనే దబిడి దిబిడే.. !



గత మూడు నెలలుగా ప్రజలను గజగజ వణికించిన చలి కాలానికి ఎండ్ కార్డు పడే టైమ్ వచ్చింది. ప్రతి యేటా నవంబర్ నెలలో మొదలయ్యే వింటర్ సీజన్ ఫిబ్రవరితో ముగియనున్న విషయం తెలిసిందే. మరో రెండు రోజులు అయితే జనవరి ముగిసి.. ఫిబ్రవరి నెలలోకి అడుగు పెట్టబోతున్నాం. సాధారణంగా సంక్రాంతి పండుగ తర్వాత నుంచి చలి ప్రభావం తగ్గుతూ వస్తోంది. ఫిబ్రవరి నాటికి పూర్తిగా వింటర్ సీజన్ ముగిసి.. మార్చి మొదటి నుంచి వేసవి కాలంలోకి ఎంట్రీ ఇస్తాం.

దాదాపు నాలుగు నెలల పాటు చలికి వణికిపోయిన ప్రజలు ఇక భానుడి ప్రతాపానికి భగ భగ మండిపోతారు. రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం వల్ల ప్రతి యేటా ఎండలు మండిపోతున్నాయి. ఈ తరుణంలో వాతావరణ శాఖ ప్రజలకు మరో 'మండి' పోయే వార్త చెప్పింది. ఈ ఏడాది ఒక నెల ముందుగానే అంటే.. ఫిబ్రవరి నుంచే ఎండలు దంచి కొట్టే అవకాశం ఉందని తెలిపింది.

2లో

## బడ్జెట్ సమావేశాల్లోనే 'వక్ఫ్ బిల్లు'.. అఖిలపక్షానికి జాబితా ఇచ్చిన కేంద్రం



జేపీసీ ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లును ఈ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రం పార్లమెంట్ ముందుకు తీసుకురానుంది. ఈమేరకు అఖిలపక్ష సమావేశంలో వెల్లడించింది.

దిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం (జనవరి 31) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలోనే నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది.

బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.

'వక్ఫ్ బిల్లు'పై స్పీకర్‌కు నివేదిక

వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది.

వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి.

## భాజపా అభ్యర్థి పాదాలకు నమస్కరించిన మోదీ.. ఇంతకీ అతడెవరంటే..?



దిల్లీలోని బహిరంగ సభలో భాజపా అభ్యర్థి పాదాలకు ప్రధాని మోదీ మూడుసార్లు నమస్కరించారు. ఇంతకీ అతడెవరంటే..?

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇటీవల భాజపా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకొంది. ఈ సభలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ తన వద్దకు వచ్చిన భాజపా అభ్యర్థి పాదాలకు నమస్కరించారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ అతడెవరు..?అసలు ఆయన పాదాలకు ప్రధాని ఎందుకు నమస్కరించారనే దానిపై చర్చ జరుగుతోంది.

బుధవారం దిల్లీలో భాజపా బహిరంగ సభ ఏర్పాటు చేసింది. దీనికి హాజరైన ప్రధానిని పార్టీ నేతలంతా కలిశారు. ఈ క్రమంలోనే వేదికపై ఉన్న మోదీ వద్దకు భాజపా అభ్యర్థి రవీందర్ సింగ్ నేగి వచ్చారు. ఆయన పాదాలకు నమస్కారం చేశారు. వెంటనే అతడిని అడ్డుకున్న ప్రధాని రవీందర్ పాదాలకు మూడు సార్లు నమస్కారం చేశారు. దీంతో అతడు ఎవరనే అంశంపై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.

రవీందర్ సింగ్ నేగి దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్. పట్‌పర్‌గంజ్‌లోని వినోద్ నగర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈయన కాంగ్రెస్, ఆప్ అభ్యర్థులు అనిల్ కుమార్, అవధ్ ఓజాకు పోటీగా బరిలోకి దిగారు. 2020లో మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియాకు ప్రత్యర్థిగా పోటీ చేసిన రవీందర్ 2 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2022లో జరిగిన దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిపై 2 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు.

అయితే.. దిల్లీలో అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతోంది. ఫిబ్రవరి 5న పోలింగ్.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో ఆప్‌ను గద్దె దించడమే లక్ష్యంగా భాజపా, కాంగ్రెస్ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నిర్వహించిన బహిరంగ సభలో మోదీ చర్యలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాయి.

# బీసీ రిజర్వేషన్లు ఫిక్స్ అవ్వగానే లోకల్ బాడీ ఎలక్షన్స్: మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించారు. బీసీ రిజర్వేషన్?పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేషన్ కమిషన్, మంత్రి వర్గం ఇప్పటికే చర్చించిందని.. రెండు మూడు రోజుల్లో బీసీ రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారు చేస్తామని తెలిపారు.

బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవ్వగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని క్లారిటీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని.. ఎవరికి భయపడే ముచ్చటే లేదన్నారు మంత్రి. ప్రభుత్వాన్ని విమర్శించే ప్రతిపక్ష నేతలను పట్టించుకోదలచుకోలేదని అన్నారు. కాగా, రాష్ట్రంలో పంచాయతీ పాలక వర్గాల కాలం ముగిసి దాదాపు ఏడాది కావస్తోన్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇచ్చిన మాట మేరకు బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం బీసీ డెడికేషన్ కమిషన్?ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోంది. 2025, ఫిబ్రవరి 2వ తేదీన కేబినెట్ సబ్ కమిటీకి బీసీ డెడికేషన్ కమిటీ రిపోర్టు అందనున్నట్లు తెలుస్తోంది. ఈ రిపోర్టుకు కేబినెట్ ఆమోదం తెలిపితే.. వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థలు నిర్వహించాలని ప్లాన్ చేస్తోంది.

## దిల్లీలోని పంజాబ్ సీఎం నివాసంలో పోలీసుల సోదాలు..!

దిల్లీలోని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సింగ్ నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారని ఆప్ ఆరోపించింది.

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలోని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసం వద్ద పోలీసు బలగాలు మోహరించారని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించేందుకు వచ్చారంటూ ఆరోపించింది. ఈ మేరకు దిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. " ముఖ్యమంత్రి నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారు. కానీ, భాజపా చేసిన తప్పులను, ఆ నేతలను మాత్రం పట్టించుకోవడం లేదు. పట్టపగలే ఆ భాజపా నేతలు డబ్బు, పాదరక్షలు ఇలా వస్తువులను ప్రజలకు



పంచేందుకు వెళుతున్నారు. అయినప్పటికీ ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటి పైకి రైడ్ చేసేందుకు వచ్చారు" అని ఆతిశీ ఆరోపించారు.

## భారత్‌కు ట్రంప్ మిత్రుడా..?శత్రువా..?: జైశంకర్ సమాధానమిదే

అంతర్జాతీయ వ్యవహారాల్లో ట్రంప్ విధానాలు గణనీయమైన మార్పు తీసుకురావొచ్చని భారత్ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.

దిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జాతీయవాది అని విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్ అభివర్ణించారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ట్రంప్ విధానాలు గణనీయమైన మార్పు తీసుకురావొచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు. దిల్లీ యూనివర్సిటీకి చెందిన హన్సరాజ్ కాలేజ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

"ఇటీవల జరిగిన ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి నేను హాజరయ్యాను. మనకు ఎంతో గౌరవం లభించింది. ఆయనొక జాతీయవాది అని నేను విశ్వసిస్తున్నాను" అని జై శంకర్ అన్నారు. ట్రంప్ భారత్‌కు మిత్రుడా..? శత్రువా..? అని అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. ట్రంప్ విధానాలతో ప్రపంచ వ్యవహారాల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశాలున్నప్పటికీ.. భారత్ మాత్రం దేశ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. "అమెరికాతో మనం బంధం బలంగా ఉంది. ప్రధాని మోదీకి ట్రంప్‌తో మంచి స్నేహముంది" అని వెల్లడించారు.

ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రభావం పెరుగుతోందన్నారు. "కొందరు భారతీయేతరులు తమను తాము భారతీయులుగా చెప్తున్నారు. విమానంలోనో, ఇంకోచోటో తమకు సీటు దక్కేందుకు అది ఉపయోగపడుతుందని భావిస్తున్నారు" అని అన్నారు. అలాగే మంత్రి తన కెరీర్ గురించి మాట్లాడారు. "నేను ఒక బ్యూరోక్రాట్‌ను అవుతానని అనుకోలేదు. నా రాజకీయ ప్రవేశం అనూహ్యంగా జరిగింది. అది అదృష్టమే



అనుకోండి. అదంతా మోదీజీ వల్లే. నో అని చెప్పలేనివిధంగా నేను రాజకీయాల్లోకి వచ్చేలా ఆయన ప్రోత్సహించారు" అని గుర్తుచేసుకున్నారు.

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారానికి భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కో రూబియోతో ఆయన భేటీ అయ్యారు. అగ్రరాజ్య విదేశాంగ మంత్రిగా రూబియో బాధ్యతలు స్వీకరించిన గంట లోపే ఈ సమావేశం జరగడం గమనార్హం. దాదాపు గంటకు పైగా వీరిద్దరూ భేటీ అయ్యారు. భారత్ – అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతమయ్యే దిశగా పలు అంశాలపై వీరు చర్చలు జరిపారు. ట్రంప్ .. తన రెండో హయాంలో భారత్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కన్పిస్తోంది. ఈ క్రమంలోనే విదేశాంగమంత్రుల భేటీ జరిగింది.

## రసవత్తరంగా అండర్ 15 రగ్బీ సెలెక్షన్స్



95న్యూస్ చేగుంట ప్రతినిధి జనవరి 30

ఈ రోజు చేగుంటలోని ఇండోర్ మల్టీప్లెక్స్ స్టేడియం గ్రౌండ్ లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 15 సెమీ కాంటాక్ట్ రగ్బీ సెలక్షన్స్ కి జిల్లా నలుమూలల నుండి 120 పైబడి క్రీడాకారులు, క్రీడాకారునిలు పాల్గొనగా అందులో నుంచి అత్యుత్తమ ప్రతిభ చూపిన 16 మంది క్రీడాకారునిలు, 16 మంది క్రీడాకారులను సెలెక్ట్ చేయడం జరిగిందని జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం గణేష్ రవికుమార్, మల్లీశ్వరి తెలిపారు.ఎంపికయిన బాలుర విభాగంలో నరేష్ జడ్ .పి.హెచ్ యస్ చేగుంట,అభిచరన్ మెదక్,అఖిల్ రామాయంపేట,మనోహార్ మెదక్,నరేందర్ రామాయంపేట,ధీరజ్ నిజాంపేట్,విట్టు చేగుంట,చైతన్య చేగుంట,రవి,చరణ్ చేగుంట,శివ నిజాంపేట్,హర్షవర్ధన్ రామాయంపేట,బాలు మెదక్, స్టాండ్ బై గా చంద్ర రామాయంపేట,మధుకర్ నిజాంపేట్ కాగా,బాలికల విభాగంలో చేగుంటకు చెందిన లాస్య,గాయత్రి ,దేవి,మౌనిక, దివ్య,పవిత్ర,అక్షయ మెదక్ చెందిన సారిభా, సాహితీ,నందిని నిజాంపేట కు చెందిన అరుణ,సంజన ప్రియ ఎంపికవగా,స్టాండ్ బై గా నిహారిక, వర్ష శ్రీ,సాత్విక,మధుప్రియ ఎంపికయ్యారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రిఫరీలు నవీన్,మహేష్, మోహన్,పి.డీ లు ప్రవీణ్,స్తుతి గీత,సరిత, దిలీప్,చంటి,కొచ్చు సంతోష్,ప్రభాకర్ పాల్గొన్నారు,ఎంపికైన వీరు ఫిబ్రవరి 1,2,3 తేదీలలో మంచిర్యాల జిల్లా కేంద్రం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఎంపికైన వీరి పట్ల వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు,పి. ఈ. టీ లు హర్షం వ్యక్తం చేశారు.

## అధిష్ఠానానికి ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా

మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల సంక్షేమ పథకాలు అమలు కావడం లేదనే అంశంపై స్పందించిన ఆయన.. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారుల వైఫల్యం కారణంగానే కొంతమేరకు పథకాలు లబ్ధిదారులకు అందడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్ఠానం వద్దకు పంపించామని తెలిపారు.

## గోబెల్స్ సిగ్గుపడేలా కాంగ్రెస్ అబద్దాలు

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారని పేర్కొన్నారు. రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదని తెలిపారు. కానీ, రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.గోబెల్స్ సిగ్గుపడేలా కాంగ్రెస్ అబద్దాలను ప్రచారం చేసిందని విమర్శించారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు. మా ప్రభుత్వం అధికా రంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కరోనా సమయంలో కూడా రైతు బంధు క్రమం తప్పకుండా వేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అని తెలిపారు. సుమారు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నదని మండిపడ్డారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడింది

మొదటిపేజీ తరువాయి


రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్ధిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.

ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు.

పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్ధిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్దతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## నెల ముందుగానే మండే ఎండలు.. ఫిబ్రవరిలోనే దబిడి దిబిడే.. !

మొదటిపేజీ తరువాయి



సహజంగా జనవరి, ఫిబ్రవరి నెలల్లో హైదరాబాద్ చాలా చాలా కూల్‌గా ఉంటుంది కానీ మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈ సారి ఒక నెల ముందుగానే ఎండలు మండిపోయే ఛాన్స్ ఉందని పేర్కొంది వాతావరణ శాఖ.

హైదరాబాద్‌లో వాతావరణం అసాధారణంగా మారి ఫిబ్రవరి నుంచే ఎండలు దబిడి దిబిడి వాయించే అవకాశం ఉందని వెదర్ డిపార్ట్మెంట్ హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భానుడి ప్రతాపం నుంచి తప్పించుకోవడం కోసం ప్రజలు ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మధ్య తరగతి వారు కూలర్లు.. ఉన్నోళ్లు ఏసీ షాపులకు క్యూ కడుతున్నారు.

# కోరుట్ల శిశు మందిర్ లో బహుమతి ప్రధానోత్సవం







**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని ప్రముఖ పాఠశాల శ్రీ సరస్వతి శిశు మందిర్ లో బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఈరోజు ముఖ్యఅతిథిగా కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీ బట్టు తిరుపతి గారు హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే ప్రార్థన కార్యక్రమం ముగిసిన వెంటనే రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కమిషనర్ బట్టు తిరుపతి గారు బహుమతి ప్రధానోత్సవం చేశారు.మున్సిపల్ కమిషనర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు, క్రమశిక్షణకు మారుపేరు సరస్వతీ శిశుమందిర్ అని విద్యార్థులు కష్టపడి సమయపాలన పాటించి ఉన్నత విద్యాభ్యాసం పొందేలా భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండేలా ఎల్లప్పుడూ కష్టపడి చదవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన గౌరవ కమిషనర్ తిరుపతి గారిని పాఠశాల పక్షాన సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ ప్రబంధకారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్ గారు పాఠశాల కరస్పాండెంట్ కోశాధికారి నీలి శ్రీనివాస్ గారు కార్యవర్గ సభ్యులు కొండబత్తిని అమర్నాథ్ మరియు ప్రబంధ కారిణి మరియు సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది.

# నిరుపేదల ఆశాకిరణం ఉదయం ఫౌండేషన్

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన కమల ప్రవళిక (30) అనే మహిళ గత నాలుగు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నది.

చికిత్స కొరకు చేతిలో ఉన్న డబ్బులన్నీ ఖర్చు చేసి ప్రతిరోజు నిత్యం మెడిసిన్ డబ్బుల కొరకు వెతుక్కొనే పరిస్థితికి చేరింది. ఆరోగ్యం దెబ్బతిని, ఆర్థిక పరిస్థితి దిగజారి ప్రస్తుతానికి బెడ్ రెస్ట్ లో ఉండిపోయింది.భర్త సాయికృష్ణ చిన్నపాటి హోటల్ నిర్వహించడంతో వచ్చిన సంపాదన భార్య వైద్య ఖర్చులకు సరిపోవడం లేక, ఇద్దరు పిల్లల చదువులకు డబ్బులు సమకూర్చలేక ఈ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నది.



గత కొన్ని రోజులుగా నిత్యావసర సరుకులు కూడా కొనలేని స్థితిలో ఉదయం ఫౌండేషన్ ని సంప్రదించారు. ఉదయం ఫౌండేషన్ కూడా పెద్ద ఆర్థిక వనరులు కలిగిన సంస్థ కాదు. మానవ సేవయే మాధవ సేవ అనే ఆదర్శంతో గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ఈ సంస్థ సభ్యులు వీరి కోరికను కాదనలేక, గురువారం ప్రవళిక కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యంతో పాటు 15 రకాల నిత్యవసర వస్తువులు, ఒక వెయ్యి రూపాయలు నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పంచతి బాలరాజ్, దొంతి మధు, పంచతి రాజేష్, పంచతి వేణుగోపాల్, బొల్లెం నరేష్, నాయకులు దేశెట్టి రాజరెడ్డి,కోటగిరి వెంకటస్వామి, గుడ్ల నాగరాజు పుప్పాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ వార్త చూసిన సహృదయులు స్పందించి ఈ కుటుంబానికి తగిన రీతిలో సహాయం అందించాలని ఉదయం ఫౌండేషన్ సభ్యులు కోరుతున్నారు. ... అంకతి భరత్ సౌజన్యంతో

# వేములకుర్తి లింక్ రోడ్డు పనులు ప్రారంభించాలి

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి - ఇబ్రహింపట్నం గ్రామల మధ్య ఉన్న లింక్ రోడ్డు మర్మతుల ను చెప్పటాలని ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు దేశెట్టి రాజరెడ్డి గురువారం హైదరాబాద్ లోని గాంధి భవన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విఫ్ అడ్లురి లక్ష్మణ్ కు వినతి పత్రాలు సమర్పించారు. గత కొన్ని సవత్సరాల కాలం నుండి వేములకుర్తి-ఇబ్రహింపట్నం రహదారి 1.4 కిలోమీటర్లు మేర రహదారి పనులు జరగక అసంపూర్తిగా నిలిచి పోయయని ,ఇబ్రహింపట్నం మండల కేంద్రనికి వెల్లంటే ప్రజలు ఇక్కట్లు



పడుతున్నరని దరకాస్తు లో వివరించారు.



ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట మనోజ్, కోమ్ముల మెహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ ముసుగులో గంజాయి స్మగ్లర్లు

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

ప్రెస్ ముసుగులో ఇంప్రెస్ చేసి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఏం జరుగుతుందో ఈ సంఘటన తెలియజేస్తున్నది.తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు లో విలేఖర్ల ముసుగులో ఉన్న ఇద్దరు గంజాయి స్మగ్లర్లను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.నిన్న 30 జనవరి గురువారం రోజున, బూర్గంపాడు మండల కేంద్రంలో పత్రికా విలేఖర్లుగా పనిచేస్తున్న ఇద్దరి వద్ద నుండి 80 కిలోల గంజాయిని నార్కోటిక్ కంట్రోల్ టీమ్ పోలీసులు పట్టుకున్నారు.బూర్గంపాడు లో పత్రికా విలెఆఖరులుగా పనిచేస్తున్న ఈ ఇద్దరు కారుకు ప్రెస్




స్టిక్కర్ తగిలించుకుని దర్జాగా గంజాయి రవాణా చేస్తున్న ఈ అక్రమ స్మగ్లర్లను పక్కా సమాచారంతో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.పట్టణంలోని బ్రిడ్జి పాయింట్ చెక్ పోస్ట్ వద్ద కాపు గాసిన నార్కోటిక్ కంట్రోల్ విభాగానికి చెందిన పోలీసులు ఈ ప్రెస్ ముసుగు సంఘ విద్రోగులను కాపుగాసి పట్టుకున్నారు.ఈ గంజాయి విలేఖర్ల తో ఇంకొక వ్యక్తి కూడా ఉన్నాడని, వీరిని అదుపులోకి తీసుకుంటున్న సమయంలో అతడు పారిపోయాడని, ఆ మూడవ వ్యక్తి కొరకు గాలిస్తున్నామని పోలీసులు అన్నారు.ఈ గంజాయి విలువ మార్కెట్లో 40 లక్షల రూపాయలు ఉంటుందని, కేసుపై సమగ్ర దర్యాప్తు ప్రారంభించామని సిఐ తెలిపారు... కృష్ణ దీసెట్టి సమాచారం,సౌజన్యంతో

# తహశీల్దార్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తహసిల్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ శ్రీ ప్రసాద్ గారు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్ముని



చిత్రపటానికి పూలమాలలు వేసి మహత్మునికి రెండు నిమిషాలు మౌనం పాటించారు.దేశం కోసం ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.ఇక్కడ కార్యలయ సిబ్బంది తో పాటు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 2 లక్షల, 20 వేల రూపాయలు LOC అందించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు.

**జగ్గయ్యపేట కరపత్రం ప్రతినిధి:-**

జగ్గయ్యపేట పట్టణం, తొరగుంటపాలెం నకు చెందిన సట్టు వంశీ గత కొంతకాలంగా గుండె సమస్యతో బాధపడుతూ విజయవాడ రమేష్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నారు. గుండె ఆపరేషన్ కు సరిపడనంత డబ్బులు లేకపోవడం వలన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారికి విషయం తెలుపుగా ఎమ్మెల్యే గారి లెటర్ ద్వారా సీఎం సహాయనిధి నుండి మంజూరైన 2,20,000 (రెండు లక్షల ఇరవై వేలు) రూపాయల %బూజ% ను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య గారి చేతులు మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, చిలుకూరి కార్తీక్, అలసకానీ నరసింహారావు, తోట నాగరాజు, పూజల కొండ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆరాటం

## – బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్

**కరపత్రం రామగిరి ప్రతినిధి, జనవరి 30.**



రాబోయే స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతుందని బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆరోపించారు. పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళబోలు మాటలు చెప్పి ప్రజలని మోసం చేస్తున్నారని ఇప్పుడున్న మంత్రి వర్గంలోని మంత్రులందరికి ఒక స్పష్టత లేదని ఏదో కాలయాపన చేసే పనిలో ఉన్నారని, మరి గ్రామాల్లో అర్హులకి పథకాలు అందడం లేదని కేవలం కాంగ్రెస్ కార్యర్తలకే పరిమితమవుతున్నాయని అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం పేదలందరికి ఇండ్లు ఉండాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద సుమారు 2 కోట్ల ఇండ్లు కట్టియాలని భావించింది అందులో భాగంగానే మన తెలంగాణ రాష్ట్రానికి సుమారు 20 లక్షల ఇండ్లు మంజూరయ్యే అవకాశం ఉన్నందున ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ఇస్తున్న ఇండ్లకి ఇందిరమ్మ పథకం అనే పేరు నామకరణం చేస్తూ ప్రజలని మోసం చేసే ప్రయత్నం చేస్తుంది ఇంకా రేషన్ కార్డులకి కూడా కేంద్రం ఆమోదం తెలుపడంతో ఇప్పుడు కాంగ్రెస్ ఈ ప్రస్తావన కూడా ముందుకు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తుంది ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని అదేవిదంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి ఇందిరమ్మ అనే పేరు పెడితే సహించబోమని, ఈ పథకాలన్నీ గ్రామాల్లో కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే పరిమితం కాకుండా అర్హులైన నిరుపేద కుటుంబాలకి అందాలని లేని పక్షాన బీజేపీ పార్టీ తరుపున తీవ్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని అయన హెచ్చరించారు

# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



## – నివాళులర్పించిన సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షులు: కాటం సత్యం

**కరపత్రం రామగిరి ప్రతినిధి, జనవరి 30.**

గురువారం రోజు రామగిరి మండల కేంద్రంలో రామగిరి మండల సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీపాద భవన్ (ఐ ఎన్ టి యు సి ఆఫీస్) లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులు గాంధిజీ అని ప్రతి ఒక్కరూ గాంధీ మహాత్ముని ఆదర్శంగా తీసుకోవాలి, గాంధీజీ చూపిన బాటలో నేటితరం నడస్తు అయన ఆశయాలను కొనసాగించాలని, దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఆణిముత్యం గాంధీజీ అని సత్యం, అహింస సిద్ధాంతాల ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడని, గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ గొప్ప యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, ఐఎన్టీయూసీ నాయకులు కోట రవీందర్ రెడ్డి, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, ఐఎన్టీయూసీ నాయకులు శ్రీనివాస్, రాజ్ కుమార్, మహేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయాలు అనుసరణీయం.. పోలాడి రామారావు...

**కరపత్రం శంకరపట్నం జనవరి 30**



అహింసా, శాంతి యుత సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు మనమందరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు.

మహాత్మా గాంధి వర్ధంతి సందర్భంగా గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రాంపూర్ చౌరస్థాలోని మహాత్ముని విగ్రహానికి పోలాడి రామారావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ శాంతి, అహింసా, సత్యాగ్రహం అనే ఆయుధాలతో దేశ స్వాతంత్రం కోసం మన జాతిపిత మహాత్మాగాంధీ , లాలా లజపతిరాయి,, బిపిన్ చంద్రపాల్, బాల గంగాధర తిలక్, భగత్ సింగ్, ఆజాద్ చంద్రశేఖర్, గోపాల కృష్ణ గోఖలే, మౌలానా అబుల్ కలాం ఆజాద్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి లాంటి ఎందరో మహ నాయకుల తో కలిసి మహొద్యమాన్ని నడిపించి బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి ఆగస్ట్ 15 ,1947 సం. లో మన దేశానికి స్వాతంత్ర్యం సిద్దింప చేశారని మహాత్ముని ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతూ త్యాగ ధనులందరికీ జోహార్లు అర్పిస్తూ దేశ సమైక్యతకు మనమందరం పాటు పడాలని పోలాడి రామారావు పిలుపు నిచ్చారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం జనవరి 31 2025

# శిశు మరణాలను తేలికగా తీసుకోవద్దు..

# జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

**కరపత్రం న్యూస్ జగిత్యాల జనవరి 30**
స్థానిక జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2024 ఏప్రిల్ నెల 1వ తారీకు నుండి ఇప్పటివరకు జరిగిన 104 చిన్నపిల్లల మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేదికలను సమర్పించారు. ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్, కన్జెంటల్ హార్ట్ డిసీజెస్ మరియు ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా నివారించ తగిన మరణాలపై పలు సూచనలు చేశారు. తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయవలెనని , నెమ్మదిగా వెన్నుపై తట్టవలనని,




త్రేన్పులు వచ్చిన తర్వాత మాత్రమే పిల్లలని పడుకోబెట్టవలెనని పసిపిల్లలకు స్నానం చేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా నోట్లోకి నీరు పోకుండా చూడవలెనని తెలిపారు . ప్రతి మహిళా ఆరోగ్య కార్యకర్త మరియు ఆశ కార్యకర్త గృహ సందర్శన సమయంలో డెలివరీ అయిన బాలింతలకు కచ్చితంగా కౌన్సిలింగ్ చేయవలెనని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల చాలా మటుకు ఆస్పిరేషన్ మరణాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ డాక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ మండలంలోని వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్ డిఎస్ఓ తిరుపతి, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ గుర్తింపు కార్డుల కోసం టాపింగ్ టెస్ట్.



**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి,జనవరి 30**
ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా గ్రామానికి చెందిన నలుగురు గీత కార్మికులు గుర్తింపు కార్డు కొరకై జగిత్యాల జిల్లా పట్టణంలో దరఖాస్తు చేసుకోగా గురువారం టాపింగ్ టెస్ట్ నిర్వహించాడానికి మెట్పల్లి ఆబ్కారి శాఖ ఎస్సై సందీప్ రావు నేతృత్వంలో డబ్బా గ్రామానికి వచ్చి టాపింగ్ టెస్ట్ ను నిర్వహించారు. ఆ టెస్టుల్లో నలుగురు గీత కార్మికులు తమ ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్, డబ్బా గీత కార్మిక సంఘం అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ల సత్యం గౌడ్, హెడ్ కానిస్టేబుల్ ఎల్ జాన్సన్, రాము, డబ్బా గీత కార్మిక సంఘం సభ్యులు, అబ్బూరి పెద్ద మల్లేష్ గౌడ్, నేరెళ్ల అంజా గౌడ్, అబ్బూరి ప్రకాష్, బత్తిని మహేందర్, ఎలుక నరేష్, నేరెళ్ల రాజ్ కుమార్, బత్తిని మధు, గారిగే అర్జున్, సుద్దాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# రామగుండం కార్పొరేషన్ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

-కార్పొరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి
-మార్చి చివరి నాటికి పూర్తి స్థాయిలో ఆస్తిపన్ను వసూలు చేయాలి
-పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కరపత్రం రామగుండం జనవరి, 30:**
రామగుండం కార్పొరేషన్ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి



తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్ను రాబోయే 2 నెలల కాలంలో మార్చి చివరి నాటికి వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని , రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్పొరేషన్లు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ శాంతి నగర్ లోని సెంటర్ డ్రై రీసెర్చ్ సెంటర్ , మేడిపల్లి డంప్ యార్డ్ ను పరిశీలించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రామలింగు, ఎస్ఈ శివానందం, ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పట్టా పాస్ బుక్ లకు రైతుబంధు వర్తింపులకు వినతి

**కరపత్రం ప్రతినిది...నిజాంపేట్**
నిజాంపేట్ మండల పరిధి లో నూతన పాసుబుక్ వచ్చిన రైతులు నిజాంపేట రైతు వేదిక లో కొత్తగా వచ్చిన పట్టా పాస్ బుక్స్ గల రైతుల నుండి బ్యాంక్ అకౌంట్స్ కలెక్ట్ చేయడం జరిగింది. మండలంలో కొత్త గా 723 పట్టా పాస్ బుక్స్ మంజూరు అయినవి. ఇప్పటి వరకు 491 రైతు లు అకౌంట్స్ ఇచ్చారు. మిగిలిన 232 రైతులు కూడా వారి బ్యాంక్ అకౌంట్ పట్టా పాస్ బుక్ . ఆధార్ కార్డ్ రైతు అకౌంట్ పాస్బుక్ జిరాక్స్ ఇవ్వలసిందిగా వ్యయసాధికారులు కొరడమైనది. 31 చివరి తారీఖు. మండల ప్రత్యేక అధికారి వినయ్ కుమార్ ఈ సమావేశం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో %ూూ% సోమలింగారెడ్డి AEO లు రైతులు పాల్గొన్నారు.



# ప్రజలు లేకుండా జరిపిన పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి...

- ప్రభావిత గ్రామాల డివిజన్ ప్రజల సమక్షంలో జరుపాలి
- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్.
- ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సి ఏర్పాటు.

**కరపత్రం రామగుండం జనవరి, 30:**
ప్రజలు లేకుండా జరిపిన పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి ప్రభావిత గ్రామాల డివిజన్ ప్రజల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుపాలని



రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారి అధ్యక్షతన గురవారం ఓ ఫంక్షన్ హాల్లో ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ... రామగుండంలో ఎన్టీపీసీ ఉత్పత్తి నుండి ఇప్పటికే వెలువడుతున్న కాలుష్యం తో ప్రజల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఎన్టీపీసీ 2400 మెగావాట్ల ప్రాజెక్టు నిర్మాణం తప్పనిసరి అయుతే సోలార్ ద్వారా నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సిలో బిఆర్ఎస్ పార్టీ నుండి కోరుకంటి చందర్,బిజేపి నుండి బల్మూరి అమరేందర్ రావు ,న్యూడెమాక్రసి ఈ.నరేష్, బిఎస్పి ఇరికిల్ల శంకరయ్య,టి.డి.పి దామెదర్ రెడ్డి, న్యూ ఇండియా పార్టీ జె.వి.రాజు, సి పిఐఎంఎల్ మాస్ లైన్ జూపాక శ్రీనివాస్,తోకల రమేష్, పర్యావరణ పరిరక్షణ వేదిక ఉమ మహేశ్వర్ రావు ఎన్ సి పి మేకల శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ, నాయకులు నారాయణదాసు,మారుతి, బుర్ర శంకర్ గౌడ్ పాల్గొన్నారు

# బొంతల రాజేష్ ను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్..

**కరపత్రం రామగుండం జనవరి, 30:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు 36వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్ కు గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగా లేక హైదరాబాద్ యేశోద హాస్పిటల్ చికత్స పొంది పూర్తి స్థాయి ఆరోగ్యంతో కోలుకొని ఇంటికి వచ్చిన బొంతల రాజేష్ ను గురువారం సాయంత్రం తన నివాసంలో కలిసి ఆరోగ్య విషయాలు తెలుసుకొని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కూన గోవర్ధన్.

**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి, జనవరి 30.**
మెట్ పల్లి పట్టణం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుల గోవర్ధన్ ఆధ్వర్యంలోఘనంగానివాళ్ళు అర్పించినారు. ఈ సందర్భంగా కూన గోవర్ధన్ మాట్లాడుతూ గాంధీ మహాత్ముని అడుగుజాడల్లో ప్రజలు నడుచుకోవాలని, ఆయన ఆశయ సాధన కొరకు తోడ్పడాలని అన్నారు. స్వాతంత్రం తెచ్చిన గాంధీ మహాత్ముని మన%శీ% ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటుమెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,కోరుట్ల నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,తోగిటినాగరాజు,రాకేష్,అన్వర్, తదితరులు పాల్గొన్నారు.




# గంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు .

**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి,జనవరి 30.**
కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన తీపి రెడ్డి గంగారెడ్డి సోమవారం మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం గ్రామంలోని మృతుడి స్వగృహంలో కుటుంబసభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటుపల్లి ప్రదీప్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, కనకట్టు రాజశేఖర్, మగ్గిడి భూమారెడ్డి, మాదం చిన్న రాజం, తీపి రెడ్డి జీవన్ రెడ్డి ,మాదం గంగారెడ్డి, లింగారెడ్డి ,పసుల సుమన్, లక్కం గంగాధర్ ,తదితరులు పాల్గొన్నారు.



# రామకృష్ణ డిగ్రీ కాలేజీ లో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**కరపత్రం న్యూస్ కోరుట్ల జనవరి30**
కోరుట్ల పట్టణంలో రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సైకాలజిస్ట్ భూమేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉద్దేశించి విద్యార్థులకు మహాత్మా గాంధీ జీవిత చరిత్రపై వారు చేసిన స్వాతంత్ర యోధ పోరాట వారు చేసిన త్యాగాల పై విద్యార్థులకు వ్యాస రచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ డైరెక్టర్ హరిప్రియ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు , ఈ వర్ధంతిలో యువజన వాలంటరీ మారంగ గణేష్ వేణు , నరేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

